# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

SEPTEMBER-2013

సంవత్సర చందా రు. 50/-

**సత్యవాణి-క్రీస్తుసంఘము**

# బైబిల్ లెక్చర్‌షిప్

**Bible Lectureship, Kakinada.**

| | | |
|---|---|---|
| సమయం | : | **2013 నవంబరు 6,7,8 తేదీలు**<br>ఉదయం 10:00 గంటలకు.<br>మధ్యాహ్నం 3:00 గంటలకు.<br>సాయంత్రం 6:00 గంటలకు. |
| స్థలం | : | **సత్యవాణి - క్రీస్తుసంఘము**<br>7-9-35 సాంబమూర్తి వీధి<br>కుళాయిచెర్వు ఎదురుగా<br>కాకినాడ-533 004. |
| ప్రసంగీకులు | : | **క్రీస్తుసంఘము**లో పేరు గాంచిన<br>ప్రఖ్యాత అంతర్జాతీయ సువార్తికులు<br>మరియు స్వదేశ సువార్తికులు. |
| వసతి,భోజనము | : | ఉచితము;మొదట్లో 20/- రూ॥లు<br>రిజిస్ట్రేషన్‌ఫీజు చెల్లించవలెను. |

**మీరు కుటుంబ సమేతముగా రావచ్చును. దారిఖర్చులు ఎవరికి వారే భరించవలెను.మీరు వచ్చి ఆత్మీయముగా మేలు పొందండి.అందరికి ఆహ్వానము!అందరికిస్వాగతము!!**

ఫోన్:0884-2363722
-2363697

వందనములతో
**రిక్కీగూటం**
**జాషువాగూటం**

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - ౩౩ | సెప్టెంబరు - 2013 | సంచిక - 2


## విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన హెచ్చరికలు
## (Warnings about Apostacy)

కాలారంభము నుండియు దేవుని ప్రజలు దేవుని మార్గము నుండి తొలగిపోయే అలవాటు కలిగినవారు. పూర్వకాలపు పితరులను గూర్చి, ఇశ్రాయేలీయులను గూర్చి, చివరకు యేసుక్రీస్తు యొక్క శిష్యులను గూర్చి మనము చదువునప్పుడు దేవుని యందు నమ్మిక యుంచువారు విశ్వాసము నుండి తొలగిపోవు ప్రమాదము యెంత ఉన్నదో మనము గ్రహించుకొన గలము. ఎఫెసులోయున్న క్రీస్తుసంఘ పెద్దలను మిలేతునకు పిలిపించి విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన ప్రమాదము నిమిత్తము అపొ. పౌలు వారిని ఇట్లు హెచ్చరించెను: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులునుగా ఉంచెనో ఆయావత్తు మందను గూర్చియు, మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని

పోవలెనని వంకరమాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" (అపొ.కా. 20:28-30). సంఘమును కాయుటలో పెద్దలకు సహాయకారిగా యుండుటకును, వారు సత్యమునకు భిన్నమైన బోధచేయు వద్దనియు, కల్పనా కథలను, మితములేని వంశావళులను లక్ష్యపెట్టరాదనియు వారికాజ్ఞాపించు నిమిత్తము ఎఫెసులో నిలిచియుండవలెనని పౌలు తిమోతిని హెచ్చరించెను (1 తిమో 1:3,4).

వృద్ధుడై యున్న పౌలు యొక్క ఈ ప్రయత్నముల ప్రతిఫలమును మనము ప్రకటన గ్రంధములో చదువగలము. అక్కడ ఎఫెసులో యున్న సంఘమును ఉద్దేశించి, "నీక్రియలను నీకష్టమును నీసహనమును నేనెరుగుదును. నీవు దుష్టులను సహింపలేవనియు అపొస్తలులు కాకయే తాము అపొస్తులులమని చెప్పుకొను వారిని పరిక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటి వనియు నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును" అని యేసుప్రభువు పలికెను (ప్రకటన 2:2,3). మనము చూచిన ఈవాక్యములను బట్టి సంఘము విశ్వాసము నుండి తొలగిపోయే ప్రమాదము ఎంతైనా యున్నదనియు, ఆ ప్రమాదమును మనము ఎదుర్కొనగలమనియు గ్రహించగలము.

మరల 1 తిమోతి 4:1-3లో పరిశుద్ధాత్మ ద్వారా పౌలు ఇట్లు వ్రాసెను: "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధల యందును లక్ష్యముంచి, విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాత వేయబడిన మనసాక్షిగలవారై వివాహమును నిషేధించుచు సత్యము విషయమై అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు".

ఆదిలో హవ్వ సర్పము యొక్క మాటలను లక్ష్యపెట్టినందున పాపములో పడెను. ఇప్పుడు మనుష్యులు మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచిన యెడల విశ్వాసము నుండి తొలగిపోవుదురు. ఆత్మ చెప్పిన మాటలను మనము వినుట మాత్రమే గాక వాటి ప్రకారము చేయువారై యుండవలెను (యాకోబు 1:22).

"వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను; వేశ్యాసంగులకును, వ్యభిచారులకును, దేవుడు తీర్పుతీర్చును" అని బైబిలు బోధించు

చున్నది (హెబ్రీ 13:4). వివాహము దేవుని ఆశీర్వాదములతో ఏర్పడిన సంస్థయై యున్నది. అయితే కొందరు అబద్ధ బోధకులు ఏమిచేయుదురు? వారు వివాహమును, కొన్ని ఆహార వస్తువులను నిషేధించుదురు అని ఆత్మతేటగా చెప్పుచున్నాడు. ఈనాడు కొంతమందికి వివాహములు నిషేధించు సంఘము, కొన్ని రోజులలో మాంసాహారము చేయరాదని ఆజ్ఞాపించు సంఘము మనమధ్యనే యున్నది. అయితే అట్టివారిని గూర్చి మనము జాగ్రత్త వహించవలెను. వారు క్రీస్తు సేవకులు కాకయే క్రీస్తుసేవకులమని చెప్పుకొనువారు.

అన్ని విషయములలోను కూడ మానవులకు గృహము ప్రాముఖ్యమైనది. సంఘమునకు, సమాజమునకు, దేశమునకు మన భవిష్యత్తుకు కూడ గృహము అతి ప్రాముఖ్యమైనది వివాహమును నిషేధించుట, గృహమును నిషేధించుటయే. అందులోను క్రైస్తవ గృహమును నిషేధించుట సంఘమును నాశనము చేయుటకు అపవాది పరోక్షముగా చేసిన యోచన అని మనము గ్రహించవలెను.

విశ్వాస భ్రష్టత్వమును గూర్చి తిమోతిని హెచ్చరించుచు, అపొ.పౌలు ఇట్లు చెప్పెను: "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణ దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము, బుద్ధిచెప్పుము. యెందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపునకు తిరుగుకాలము వచ్చును" (2తిమో 4:2-4). అపొ. పేతురు కూడ ఇట్లనుచున్నాడు: "మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను రహస్యముగా అనుసరించి నడుతురు; వీరినిబట్టి సత్యమార్గము దూషింపబడును. వారు అధికలోభులై కల్పనా వాక్యములు చెప్పుచు, మీవలన లాభము సంపాందించుకొందురు" (2పేతురు 2:1-3).

ఈ వాక్యములలో విశ్వాస భ్రష్టత్వము నాలుగు విధములుగ ఉండునని గుర్తించవచ్చును. జనులు హితబోధను సహించరు అని మొదటిగా పరిశుద్ధాత్ముడు పలికెను. తరువాత వారు

తమ కనుకూలమైన బోధకులను పోగుచేసి కొందురు అని వ్రాయబడి యున్నది. ఇది ఈనాడు సత్యమని మనందరము ఎరిగినదే. పాపమును ఖండించుచు యున్న బోధను సంహించు వారు బహుస్వల్పము. అంతేకాదు. పాపమును బైబిలు ఖండించు రీతిగా ఖండించు బోధకులు కూడ బహు అరుదుగా మనకు కన్పించుచున్నారు. సత్యమును ఎదురాడువారు, దానిని దూషించు వారనేకులు మనకు ఈదినాల్లో కనబడు చున్నారు. అసత్యమును బోధించు బోధకు లవలన క్రైస్తవమతంలో అనేక శాఖలు ఏర్పడినవి. బైబిలునుబట్టి వారి అబద్ధ బోధలను బయలుపరచినను సరే వారు మార్పునొందని వారుగ కనబడుచున్నారు. పరిశుద్ధాత్ముడు చెప్పిన సంగతి, అంటే అనేకులు తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొందురను సంగతి యధార్థము.

అట్టివారు సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపు తిరుగుదురని పరిశుద్ధాత్ముడు చెప్పియున్నాడు. అబద్ధబోధకులు అబద్ధ సిద్ధాంతములను బోధించునపుడు నాశనకరమగు భిన్నాభిప్రాయములు ఏర్పడును. ప్రజలలో సత్యమును గూర్చిన ఆసక్తి కుంటుపడును. వారివలన సత్య మార్గము దూషింపబడును. అక్రమము విస్తరించును. అందువలన ప్రేమ చల్లారును (మత్తయి 24:12). మనుష్యులు దేవుని సత్యము ననునరింవక మనుష్యుల పారంపర్యాచారముల ననుసరింతురు. చివరకది నాశనమునకు దారితీయును (మత్తయి 15:14).

ఈ అబద్ధ బోధకులను మనము గుర్తించగలము. వారు విందులలో అగ్రస్థానములను, సమాజ మందిరములలో అగ్రపీఠములను, సంతవీధులలో వందనములను కోరుదురు. వారు బోధకులని గుర్తింపబడు నిమిత్తము ప్రత్యేక దుస్తులను ధరింతురని యేసు చెప్పెను (మత్తయి 23:5-7). వారు సువార్త వలన లాభము సంపాదించ ప్రయత్నించెదరు (2 పేతురు 2:2;2 కొరింథీ 2:17). చక్కని మాటలతో ఇంపుగ మాటలాడుదురు (కొలస్స 2:4, రోమా 16:18). అట్టివారి విషయమై మనము జాగ్రత్త కలిగి యుండవలెనని మత్తయి 7:15లో యేసుక్రీస్తు బోధించెను.

అట్టివారిని మనము వాక్యమును బట్టి సరిదిద్దుటకు ప్రయత్నించవలెను. వారు విననియెడల వారిని విసర్జించవలెను. ఎవడైనను క్రీస్తు బోధను తేక మీయొద్దకు వచ్చిన యెడల వానిని మీయింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పవద్దు.

శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును అని 2 యోహాను : 10,11లో వ్రాయబడి యున్నది.

నీవు సువార్తను ప్రకటించు చున్నయెడల సత్యవాక్యమును సరిగ విభజించి బోధించుము. సువార్తను వినుచున్న నీవు ఏమి వినుచున్నావో జాగ్రత్తగా చూచుకొనుము. బెరయలోని క్రైస్తవులవలె బోధకులు చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని లేఖనములను పరిశోధించుము. సత్య వాక్యమునకు చెవి యిచ్చి దానికి లోబడుము. విశ్వాసములో నిలకడగా యుండుటకు దేవుడు నీకు సహాయం చేయును గాక !!

## అమూల్యమైన ముత్యము గూర్చిన ఉపమానము
## (The Parable of the Pearl of Great Price)

**పరిచయము :** మత్తయి 13:45-46

ఈఉపమానము రెండు వచనములలోనే చెప్పబడినా దీనికి రకరకాల భావార్థములు చెబుతారు. వర్తకుని గూర్చి, అమూల్యమైన ముత్యమును గూర్చి వ్యాఖ్యాన కర్తలు రకరకాలుగా చెబుతారు. అయితే ఈఉపమానము దీనికి ముందు చెప్పబడిన ఉపమానమునకు సమానాంతరముగా యున్నది. ఈ రెంటి ముఖ్యోద్దేశము ఒక్కటే.

ముత్యములను గూర్చి పాత నిబంధనలో చెప్పబడలేదు. యూదులకు వాటి విలువ అంతగా తెలియదు. గాని క్రొత్త నిబంధనలో ముత్యములను గూర్చి పలు మారులు చెప్పబడి యున్నది.

దాచబడిన ధనము, అమూల్యమైన ముత్యముల ఉపమానములు రాజ్యమును గూర్చి చెప్పబడిన జోడి ఉపమానములు గత పాఠంలో వాటిని కవల ఉపమానములన్నాము. ఈ ఉపమానములు ఒక్కొక్కటి అంచనా వేయలేని పరలోక రాజ్యము యొక్క విలువను గూర్చి తెలియజేయుచున్నవి.

**ఉపమానము :**

"మరియు పరలోక రాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని పోయి తనకు కలిగినంతయు అమ్మి దాని కనుగొనును" (మత్తయి 13:45-46).

ఈ రెండు ఉపమానములలోను కనుగొన్నవాడు తనకు కలిగిన దంతయు అమ్మి వాటిని కొన్నట్లు చూడగలము. అయితే దాచబడిన ధనమును కనుగొన్నవాడు దానిని అనుకొనని రీతిగా కనుగొన్నాడు, గాని ఈ అమూల్యమైన ముత్యమునైతే ఒకడు దానిని వెదకి

కనుగొన్నాడు.

వర్తకుడు వ్యాపారి. అతడు అమూల్యమైన వస్తువులను వెదకి కొనేవాడు. అది అతని వినోదము లేక హాబీ కాదు. మరియు అమూల్యమైన ముత్యమును కొనుటలో అతడు లోభి కూడ కాదు. అదొక వ్యాపార సంబంధమైన పని, అతని వృత్తిలో ఒక భాగము. దానిని చివరికి వాడుకొనే వారు ఒక రాజుగాని, రాణిగాని కావచ్చును. లేదా ఎవరైనా ధనవంతుడు కావచ్చును.

ఈవర్తకుడు ముత్యముల యొక్క విలువను అంచనా వేయుటలో సిద్ధహస్తుడు. ముత్యముల యొక్క విలువను తెలిసికొనడం అతని వ్యాపారం. అతడొక ముఖ్య ఉద్ధేశ్యము గలవాడు. అతడు దేనికొరకు వెదుకుచున్నాడో బాగుగా ఎరిగిన వాడు అ ముత్యము యొక్క విలువను గ్రహించిన వాడై, దాని ఖరీదును యిచ్చుటకు ఇష్టపడ్డాడు. అతని వ్యాపార లావాదేవీలలో అపార్థమునకు తావు లేదు.

గత పాఠంలో దాచబడిన ధనమున్న పొలమును కొన్నా వానికి ఇతనికి పోలిక యున్నది. ఈమనుష్యుడు దేవుని రాజ్యమును, లేదా సంఘమును వెదుకుచున్నాడు. అతడు దానిని ఖచ్చితముగా అంచనావేసి కనుగొన్నాడు. అందువలన సంపూర్తిగా సమర్పించు కొనిన వానిని గూర్చి ఈ ఉపమానము చెప్పుచున్నది. అతడు వెదుకుచున్న దానిని పొందుటకు ఎంతైనా వెచ్చించ గలడు. వెచ్చించాడు.

ఈ అమూల్యమైన ముత్యమే క్రీస్తుసంఘము, రాజ్యము. అది అంత అమూల్యమైనది ఎందుకంటే, దేవుడే తన కుమారుడైన క్రీస్తు రక్తమును దానికొరకు యిచ్చారు (యోహాను 3:16; అపొ.కా. 20:28). అదే రీతిగా ప్రతితరములోను సత్యమును వెదకువారు క్రీస్తు సంఘమును లేదా క్రీస్తు రాజ్యమును గుర్తించగలరు.

“అడుగుడి మీ కియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును వెదకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును” (మత్తయి 7:7-8).

రాజ్యము యొక్క విలువ తెలిసినదే, అందువలన అతడు ఇష్టపూర్వకముగా దాని యొక్క మూల్యమును చెల్లించాడు. సత్యమును వెదకు ప్రతివాడు రాజ్యమును సంపాదించు కొనుటకు సంపూర్తిగా సమర్పించు కొంటాడు. వ్యక్తిగతముగా ఎంతైనా అతడు దాని కొరకు మూల్యమును చెల్లించుకొంటాడు.

మూల్యము చాల హెచ్చుగానే యుండవచ్చును. పరలోక రాజ్యపౌరుడగుటకు ఒకడు మానవ కల్పిత మత

రాజ్యములను, అనగా డినామినేషన్లను మతములను విసర్జించాలి. తన కుటుంబము అతడు వాటితో పెరిగి యుండవచ్చును గనుక వాటిని విసర్జించుట కష్టమవ వచ్చును (గలతీ 1: 13- 14). ఒకడు తన కుటుంబ సభ్యులను, మిత్రులను కూడ విడనాడ వలసివచ్చును (మత్తయి 10:35-39). ఈరాజ్యపౌరుడగుటకు ఒకడు తన వృత్తిని మార్చుకోవలసి వచ్చును, కుటుంబ వృత్తిని విసర్జించ వలసివచ్చును (అపో.కా.19 :19). మరియు రాజ్యమును వెదుకువారు గతంలో వారు అలవాటు పడిన లోకభోగములను విసర్జింప వలయును (హెబ్రీ 11:25).

క్రొత్త నిబంధనలో రాజ్యమును ఈ రీతిగా వెదకినవారిలో నీ కోదేము (యోహాను 3), నపుంసకుడు (అపో. కా.8). కొర్నేలి (అపో.కా. 10) బెరయ వారు (అపో.కా. 17:11) ఉదాహరణగా యున్నారు. అపొస్తలులు తమ వృత్తి వ్యాపారములను విసర్జించి సువార్త చాటుటకు సమర్పించుకొన్నారు.

"పేతురు -ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకునని ఆయనను అడుగగా యేసు వారితో ఇట్లనెను; ప్రపంచ పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు. నానామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును. ఇదియు గాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును. మొదటివారు అనేకులు కడపటివారగుదురు, కడపటివారు మొదటి వారగుదురు" (మత్తయి 19:27-30). కొన్నిసార్లు మనం ఈలోక సంబంధ సంగతులను కోల్పోవుట జరుగును (మార్కు 10: 17-22).

**ముగింపు :**

మనం ఈ జీవితంలో పెట్టుబడులు పెట్టుదేనికైనా అత్యంత విలువైనది దేవుని రాజ్యము, లేదా క్రీస్తుసంఘము. సంఘమైన రాజ్యము కొరకు యేసు తన్నుతాను అప్పగించుకొనెను. (ఎఫెసీ 1:3). మనుష్యులు సత్యమును తెలిసికొనగలరు. అది సత్యమన్న వార్తను గ్రహింపగ కొనగలరు.

## దేవుడున్నాడని నీవు నిజముగా తెలిసికొనగలవు
## (You can be Sure About God )

"నీవు నిజముగా సజీవుడగు దేవుని కుమారుడవగు క్రీస్తువని మేము విశ్వసించి యెరిగి యున్నాము" (యోహాను 6:69).

**పరిచయము :**

అనిశ్చయతలతో నిండి యున్న లోకములో కొన్ని సంగతులనుగూర్చి మనము నిజముగా తెలిసికొనగలమనుట ప్రోత్సాహకరముగా యున్నది. కొన్ని సంగతులను మనము నిజముగా యెరిగి యుండుట అత్యవసరము. మనదైనందిన జీవితాల్లోకూడా కొన్ని సంగతులను మనం దృఢముగా ఎరిగి యుండాలి. ఒకడు తినే ఆహారము ఆరోగ్యకరమైనదని, పుష్టిని కలిగించునదని, విషతుల్యము కాదని దృఢముగా తెలిసికొని యుండాలి. మనం ఖచ్చితముగా దేనిని తెలిసికొనలేమని కొందరు తలస్తారు. అది అసమంజసము. "మనం నిజముగా దేనిని తెలిసికొనలేమని నిజంగా నీవు చెప్పగలవా?" యని అట్టి వారిని ప్రశ్నించుచున్నాము. అవునని అతడు జవాబిస్తే అట్టి వాని స్థితి అసత్య మైనది. ఏలయనగా ఒకడు తెలిసికొన లేడని అతడెరుగును.

దేనిని గూర్చియైనా తెలిసికొనా లంటే ఒకడు అన్నీ తెలిసికొననక్కర్లేదను నది ప్రాముఖ్యము. పాలను గుర్తించుటకు నల్లటి అవు పచ్చని గడ్డితిని తెల్లటి పాలనెట్లు ఇచ్చునో ఒకడు తెలిసి కోనక్కర్లేదు. అట్లే దేవుని గూర్చి తెలిసికొనుటకు ఒకడు బైబిలు అంతా ఎరిగి యుండనక్క ర్లేదు. ఆయనను గూర్చి, ఆయన వాక్యమును గూర్చి, రక్షణను గూర్చి మనం ఖచ్చితముగా తెలిసికొన గలము.

**దేవుడున్నాడో లేదో తెలిసికొనగలము:**

దేవుని ఉనికిని గూర్చి నిర్ధారణ కలిగి యుండుటకంటే ప్రాముఖ్య మైనది వేరొకటి లేదు. అయితే దేవుడున్నాడు లేదా ఆయనలేడు! దేవుడు లేడని నిర్దేవులు, నాస్తికులు వాదిస్తారు, గాని అస్థికులు దేవుడు న్నాడని వాదిస్తారు. వీరిలో ఎవరు రైటు? మనము నిజముగా చెప్ప గలమా? దేవుని ఉనికిని గూర్చి కొన్ని బలమైన రుజువులను పరిశీలిం చుదము.

**జీవము ఎక్కడ నుండి వచ్చును ?**

జీవము యొక్క ఉనికిని గూర్చి రెండేరెండు సాధ్యముకావచ్చును. 1) జీవము నిర్జీవపదార్థమునుండి కలిగినది లేదా 2) జీవము జీవము నుండే కలిగినది. నిర్జీవ పదార్థము నుండి జీవముద్భవించినదంటే, అనిర్జీవ

పదార్థమెక్కడ నుండి వచ్చినది? నిర్జీవ పదార్థము నిత్యముండునదా? కాదు నిర్జీవపదార్థము నిత్యము వుండునది కాదనుటకు నిత్యముండునదా? కాదు. నిర్జీవపదార్థము నిత్యము వుండునది కాదనుటకు శాస్త్రయుక్తమైన రుజువులున్నవి. వస్తువులు అరిగిపోవును, కరిగిపోవును. వాటికొక ఆరంభమున్నది. అంత ముండును. నిత్యములు కావు.

జీవము జీవమునుండే ఉద్భవించునని శాస్త్రయుక్తముగా మనమెరుగుదుము. జీవనోత్పత్తి శాస్త్రము ( The law of Biogenesis) జీవమునుండి జీవము కలుగునని చెప్పుచున్నది. మానవులు, జంతువులు, వృక్షములు మొదలగునవి మృతమైన పదార్థము నుండి ఉద్భవింపవు. జీవముండాలంటే, అంతకుముందే జీవముండాలి. జీవము నుండి జీవము కలుగును గనుక, జీవముఎల్లప్పుడు ఉండియుండాలి. ఒకప్పుడు జీవములేని సమయముండియుంటే, ఇప్పుడు జీవము ఉండదు. గాని ఇప్పుడు జీవమున్నది, గనుక ఎల్లప్పుడు జీవమున్నదియని అది నిరూపించుచున్నది. జీవమును మనం ధ్యానించునప్పుడు, అది ఎల్లప్పుడు ఉండి యుంటుట మాత్రమేగాక, అది జ్ఞానయుక్తమైన జీవమని కూడ గ్రహించగలము. ఉదాహరణకు ఒకడు మానవ జీవము యొక్క సంక్లిష్టమైన స్థితిని (జీవకణములు, రక్తప్రసరణ, శ్వాస, నిశ్వాసములు మొదలగునవి) గమనించినప్పుడు, వీటన్నిటిని సృజించిన జ్ఞానియైన జీవుడుండెనని గ్రహించుకోగలడు.

జీవము అంతకుముందున్న జీవమునుండి ఉద్భవించుట మాత్రమే గాక, అదిదాని జాతిప్రకారముద్భవించును. మానవులనుండి ఎల్లప్పుడు మానవులే కలుగుదురు. జీవనోత్పత్తి సూత్రముపై ప్రతి దంపతులు ఆధారపడియేయుందురు. మానవులు పిల్లులకు, కోతులకు లేదా జంతుజాలములకు జననమియ్యరు. అట్లే పిల్లులు, కోతులు మొదలగునవి మానవులకు జననమియ్యవు. అది ఎప్పుడు జరుగలేదు, ఎన్నడు జరుగదు. ప్రతి జాతి జీవము దాని జాతి ప్రకారము ఉద్భవించును ఇందెందువలన ? దానిని సజీవుడైన దేవుడట్లు నియమించినందువలన! అందువలన పరిణామము జెందుట అసాధ్యము! పరిణామ సిద్ధాంతము అబద్ధము!! కుక్కల నుండి మానవులు, మానవుల నుండి కుక్కలు ఎన్నడు ఉద్భవింపవు.

మానవ, జంతు, వృక్ష జాతి జీవము యొక్క ఆరంభమును గూర్చి బైబిలు మనకు జవాబిచ్చుచున్నది. జీవము నుండి జీవము కలుగును గనుక జీవము ఎల్లవేళలా యుండెను. యిది విజ్ఞానశాస్త్రముతో

పరిపూర్ణముగా ఏకీభవించుచున్నది. ఎల్ల వేళలా ఉనికి కలిగి యుండిన జ్ఞాన రూపి యైన జీవము దేవుడు! "పర్వతములు పుట్టక మునుపు, భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగ యుగములకునీవే దేవుడవు" అని బైబిలు చెప్పుచున్నది (కీర్తన 90:2). దేవుడే సమస్తమును సృజించెనని కూడ బైబిలు చెప్పుచున్నది. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికా 1:1). ఆదికాండము మొదటి అధ్యాయాన్ని చదివితే దేవుడు సమస్తాన్ని ఆరుదినములలో సృజించెనని తెలిసికొన గలవు. ఆయన తన వాక్కును వినియోగించి సమస్తమును సృజించెను. "ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిర పరచబడెను" (కీర్తన 33:9).

సమస్తము దాని దాని జాతిప్రకారము ఉత్పత్తి జెందునట్లు కూడ దేవుడు జీవరాశులను సృజించెను. "దేవుడు గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించునుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను అది మంచిదని దేవుడు చూచెను" (ఆదికా 1:11-12).

ప్రతియింటిని నిర్మించినవాడు కలడా ?

నిర్మానుష్యమైన ఒక ద్వీపము మీద మనం ఒక పాకను కనుగొన్నట్లయితే, దానిని ఎవరో ఒకరునిర్మించి యుండాలి. తాటాకు పాకలు వాటికవే నిర్మించు కోలేవు. గడియారమున్నట్లయితే దానిని తయారు చేసిన వారుంటారు. అదేరీతిగా ఈ ప్రపంచాన్ని నిర్మించిన వాడొకడుండాలి. అందుకే "ప్రతి యిల్లును ఎవడైన యొకని చేత కట్టబడును; సమస్తమును కట్టినవాడు దేవుడే"యని హెబ్రీ పత్రిక లేఖకుడు చెప్పుచున్నాడు (హెబ్రీ 3:4). మనము నివసించు చున్నలోకమును పరిశీలించినట్లయి తే, ఆశ్చర్యపడక తప్పదు. ఈ విశ్వము లో యున్న గ్రహాలు, నక్షత్రములు, ఈప్రపంచము, దాని మహా సముద్రములు, అందున్న జీవరాశులు యివన్నీ పరిశీలించినట్లయితే అదంతా గొప్ప ఆశ్చర్యము. కీర్తనకారుడిట్లను చున్నాడు : "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపర చుచున్నది. పగటికి పగలు బోధచేయు చున్నది, రాత్రికి రాత్రి జ్ఞానముతెలుపు చున్నది. వాటికి భాషలేదు, మాటలు లేవు, వాటి స్వరము వినబడదు. వాటి కొలనూలు భూమి యందంతట వ్యాపించి యున్నది. లోకదిగంతముల వరకు

వాటి ప్రకటనలు బయలు ఎలు చున్నవి. వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను. అతడు తన అంతః పురములో నుండి బయలు దేరు పెండ్లి కుమారునివలె ఉన్నాడు, శూరుడు పరుగెత్తనుల్లసించునట్లు తన పథమునందు పరుగెత్తనుల్లసించుచు న్నాడు. అతడు ఆకాశమున ఈ దిక్కు నుండి బయలు దేరి అదిక్కువరకు దాని చుట్టు తిరిగివచ్చుచున్నాడు. అతని వేడిమికి మరుగైనది ఏదియులేదు" (కీర్తన 19:1-6). అపో.పౌలు ఇట్లు చెప్పాడు : "ఆయన అదృశ్యలక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు" (రోమా 1:20). ఈ సృష్టిని పరీక్షించి దాని సృష్టికర్తయొకడున్నాడని మనం తెలిసికొన వచ్చును ! ఒక యిల్లుదానికదే ఏలాగు కలుగదో అట్లే ఈ ప్రపంచము దానికదే వచ్చిపడలేదు. అది సృష్టింపబడినది !!

**దేవుడెవరు ?**

ఒకే ఒక్క దేవుడున్నారు. "మనకు ఒక్కడే దేవుడున్నారు. ఆయన తండ్రి, ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము" (1 కొరింథీ 8:6). దైవత్వములో ముగ్గురు మూర్తులున్నారు, ఆముగ్గురు సర్వ సమా నులే, తండ్రియైన దేవుడు (మత్తయి 6:9), కుమారుడైన దేవుడు (యోహాను 1:1-3), మరియు పరిశు ద్ధాత్మ దేవుడు (అపో.కా. 5:3-4).

**దేవుడు సర్వజ్ఞాని :** ఆయన సమస్తమును ఎరుగు ను. "యెహోవా నీవునన్ను పరిశోధించి తెలిసికొని యున్నావు. నేను కూర్చుం డుట నేను లేచుట నీకు తెలియును. నాకు తలంపుపుట్టకమునుపే నీవు నామనస్సును గ్రహించుచున్నావు. నానడకను నాపడకను నీవు పరిశీలన చేసి యున్నావు, నాచర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొని యున్నావు. యెహోవా మాటనా నాలుకకు రాకము నుపే అదినీకు పూర్తిగా తెలిసియున్నది. వెనుకను ముందును నీవు నన్ను ఆవరించి యున్నావు నీచేయి నామీద ఉంచి యున్నావు. ఇట్టి తెలివినాకు మించినది. అది అగోచరము, అది నాకందదు" (కీర్తన 139:1-6).

**దేవుడు సర్వాంతర్యామి :** ఆయన అన్నిచోట్ల ఒకే సమయ మందుండు వాడు. "నీ ఆత్మ యొద్ద నుండి నేనెక్కడికిపోవుదును? నీసన్నిధి నుండి నేనెక్కడికిపారి పోవుదును? నేను ఆకాశమును కెక్కినను నీవు అక్కడను ఉన్నావు. నేను పాతాళమందు పండు

కొనినను నీవు అక్కడను ఉన్నావు. నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్రదిగంతములలో నివసించినను అక్కడను నీచేయి నన్ను పట్టుకొనును. అంధకారము నన్ను మరుగుచేయును, నాకు కలుగు వెలుగు రాత్రి వలె ఉండును అని నేను అనుకొనిన యెడల చీకటియైనను నీకు చీకటి కాకపోవును. రాత్రిపగటివలెనీకు వెలుగుగా ఉండును. చీకటియు వెలుగును నీకు ఏకరీతిగా ఉన్నవి". (కీర్తన 139: 7-12). దేవుడు సర్వశక్తిమంతుడు : "అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడై నప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై - నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము" అని చెప్పెను (ఆది.కా. 17:1). "యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా యున్నదా? మీదటికి ఈకాలమున నిర్ణయకాలమందు నీయొద్దకు తిరిగి వచ్చెదను అప్పుడు శారాకు కుమారుడు కలుగుననెను" (ఆది.కా 18:14). దేవుడు పరిశుద్ధుడు : "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది .... మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:14-16). దేవుడు ప్రేమయై యున్నాడు : "దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:8).

దేవుడు అందరికి సమీపముగా యున్నాడు : జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనా కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడుకాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి మనుష్యులను సృష్టించివారు ఒక వేళ దేవుని తడవులాడి కనుగొందురేమోయని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా యుండు వాడు కాడు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము ఉనికిని కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని మీకవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై యుండి మనుష్యుల చమత్కార కల్పన వలన మల్చబడిన బంగారమునైనను, వెండినైనను రాతినైనను దేవత్వము

పోలియున్నదని తలంపకూడదు" (అపో.కా. 17:24-29).

**దేవుడు దయగలవాడు :** "ఆయన వాత్సల్యపూర్ణుడై వారిని నశింపజేయక వారి దోషమును పరిహరించువాడు. తన ఉగ్రతను ఏ మాత్రము రేపు కొనక పలుమారు కోపము అణచుకొనువాడు" (కీర్తన 78 : 38).

ఆయన నాశ్రయించు వానిని ఆయన క్షమించుటకు సిద్ధమనస్సుగలవాడు, దేవుడు. "ప్రభువా నీవు దయాళుడవు, క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు, నీకు మొఱ్ఱపెట్టువారి యెడల కృపాతిశయము గల వాడవు" (కీర్తన 86:5).

– బిల్లీ బ్లేండ్

## విశ్వాసము ఒక్కటే
## (There is one Faith)

"విశ్వాసము ఒక్కటే" (ఎఫెసీ 4:4). మతసంబంధ విషయాల్లో ఈలోకం గందరగోళంతో నిండియున్నది. కొందరికి యిది ఇష్టంగానే యుండవచ్చును. అయితే ఆత్మీయ విషయాలలో మానవుని కిష్టమైనదికాదు గాని, దేవుని కిష్టమైనది ఏదో మనం తెలిసికోవాలి. దేవుడు తన యిష్టాన్ని తెలియంజేసారని మనం మననం నందుంచుకోవాలి.

విశ్వాసము ఒక్కటేయని బైబిలు బోధించుచున్నది. అది ఏక వచనము. క్రొత్తనిబంధనలో విశ్వాసము అను ఈమాటలో క్రైస్తవ విధానమంతయు ఇమిడియున్నది. దీనిని గూర్చి యూదా తన పత్రికలో ఇట్లు వ్రాసాడు: "ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగల వాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడినబోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు వ్రాయవలసి వచ్చెను" (యూదా :3).

పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధలేక విశ్వాసము నిమిత్తము పోరాడవలెనను మాటలను గమనించుము. అనేక విశ్వాసములు (బోధల) నిమిత్తము కాదుగాని ఒకే ఒక్క విశ్వాసము నిమిత్తము పోరాడాలి. అనేక బోధల నిమిత్తము పోరాడితే అంతా గజిబిజి, స్వవిరుద్ధము, అర్థరహితమగును. అయితే నేడు క్రైస్తవలోకంలో యిదే జరుగుచున్నది. వారు ఏబోధ అయినా పరవాలేదు, ఏసంఘమయినా పర్వాలేదని చెబుతారు!

"విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము" అని పౌలు తిమోతిని హెచ్చరించాడు (1 తిమో 6:12). అతడు అనేక విశ్వాసములను

గూర్చి కాదు గాని ఒకే ఒక్క విశ్వాసము ను గూర్చి చెప్పాడు. "విశ్వాసమును కాపాడు కొంటిని" యని పౌలు మరి యొక చోట చెప్పాడు (2 తిమోతి 4:7). అన్యులకు అపొస్తలుడైన పౌలు తీవ్రమైన ఆసక్తి గలవాడై పాత ధర్మశాస్త్రమును విసర్జించి క్రొత్త నిబంధనకు హత్తు కొన్నాడు. అతడా ఒకే ఒక్క విశ్వాసము కొరకు చివరకు తన ప్రాణమును సయితము కోల్పోయాడు (2 తిమోతి 4:7-8).

ఒకేఒక్క విశ్వాస క్రమముండ వలెనని, ఒకే ఒక్క రక్షణ సంకల్పము, విమోచన పధకముండవలెనని దేవుని యొక్క ఉద్దేశ్యమై యుండెను. అది మానవ సృష్టికాదు, మానవ సంకల్పము కాదు. అది మానవుల సభల వలన మానవుల యోచన వలన గాని కలిగి నది కాదు. విశ్వాసము లేక విశ్వాస క్రమము దేవుని మనస్సులో ఆరంభమై ఆయనచే సంకల్పించబడి మానవుని క్షేమము కొరకు దేవుని మహిమ కొరకు ఉద్దేశించబడినది.

బైబిలు దానికదే చక్కటి భాష్యా ర్థమును చెప్పును. "ఆత్మయు ఒక్కడే" యని పౌలు చెప్పిన దానిని మనము గమనించాలి. దీనిని గూర్చి ఎక్కడా యేమీ సందేహము లేదు. అదే లేఖన భాగము " ఒకే ఒక్క విశ్వాసము న్నదని" చెప్పుచున్నది. యిది కూడ సత్యమే. విశ్వాసము ఒక్కటే. ఆత్మయు ఒక్కటే యని చెప్పులేఖనమే విశ్వాసము ఒక్కటే యని చెప్పుచున్నది.

యేసుప్రభువు చనిపోవకముందు తన శిష్యులతో, "మీరు దేవునియందు విశ్వాసముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి... నేనేమార్గమును సత్యమును జీవమునై యున్నాను, నాద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పెను (యోహాను 14:1-6).

యేసే మార్గము, సత్యము, జీవము నైయుంటే ఒకటి కంటే ఎక్కువ విశ్వాసము లెట్లుంటాయి ? నేడు అనేక రకాల విశ్వాస ముండుట వలన లోకమంతా గజిబిజిగా తయారైనది. కుటుంబాలు విడిపోవు చున్నవి, సమాజములు ఒకరితోనొకరు పోరాడు చున్నారు. దేశములు సయితము శాంతిలేక యున్నారు. దేవుని వాక్యమును సరిగ పాటించకపోవుట వలన ఈలోక మంతయు ఆత్మీయముగా గాయపరచ బడినది.

ఒకే శరీరము, ఒకే నిరీక్షణ, ఒకే ఆత్మ, ఒకే ప్రభువు, ఒకే బాప్తిస్మము, ఒకే దేవుడు ఎట్లున్నారో అట్లే ఒకే విశ్వాస మున్నది — చార్ల్స్ కాబ్

## బాప్తిస్మము పొందినప్పుడు అనేక సంగతులు జరుగును
## (Many Things Happen at Baptism)

మనము బైబిలు ప్రకారము బాప్తిస్మము పొందినప్పుడు అనేక సంగతులు జరుగును. దిగువ సంగతులు గమనించుము :

1. యేసు యొక్క మాదిరిననుసరింతుము (మత్తయి 3:15).
2. ఆయన ఆజ్ఞకు విధేయులగుదుము (అపో.కా. 10:48).
3. మనకు పాపక్షమాపణ లభించును (మార్కు 16:16; అపో.కా. 2:38).
4. పరిశుద్ధాత్మ అను వరమును పొందుదుము (అపో.కా. 5:32).
5. క్రీస్తులో శిశువులగుదుము (1 పేతురు 2:2).
6. నూతన సృష్టియగుదుము (2 కొరింథీ 5:17).
7. మనము తిరిగి జన్మించి, మార్పునొందుదుము (యోహాను 5:3; మత్త 18:3).
8. బాప్తిస్మము ద్వారా క్రీస్తును ధరించుకొందుము (గలతీ 3:27).
9. ఒక్కశరీరము లోనికి బాప్తిస్మము పొందుదుము (1 కొరింథీ 12:13; ఎఫెసీ 1:22–23).
10. క్రీస్తు సంఘముతో చేర్చబడు దుము (అపో.కా. 2:47).
11. క్రీస్తు రాజ్యములోనికి మార్చబడుదుము (కొలస్స 1:13).
12. దేవుని యెదుట నిర్మలమైన మనస్సాక్షి గలిగి యుందుము (1 పేతురు 3:21).
13. క్రైస్తవునిగా మనము దేవుని నామమును ఘనపరచుదుము (1 పేతురు 4:16).
14. మనకు అనేక ఆత్మీయాశీర్వాదములు లభించును (ఎఫెసీ 1:3).
15. మన ప్రార్థనలలో పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయును (రోమా 8:26,27).
16. మనము వెలుగులోనడుతుము, యేసు రక్తము మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7–9).
17. క్రీస్తునందున్నవారికి ఏ శిక్షా విధియు లేదు (రోమా 8:1).
18. విశ్వసించుట ద్వారా దేవుని ప్రభావము మన జీవితములో కనబడును (కొలస్స 2:12).

క్రొత్తనిబంధనలో బాప్తిస్మమును గూర్చి కనీసము 128 సార్లు చెప్పబడి యున్నది. ఇన్ని గొప్ప సంగతులు బాప్తిస్మములో సంభవించు చున్నందున బాప్తిస్మము పొందుటకు ఎవరైనా ఎందుకు నిరాకరిస్తారు ?

– జెరోమ్ సేవేజ్

## బైబిలు -విజ్ఞాన శాస్త్రము
## (The Bible and Science)

| బైబిలు | ఒకప్పుడువిజ్ఞాన శాస్త్రము | ఇప్పుడు విజ్ఞానశాస్త్రము |
|---|---|---|
| భూమి గుండ్రముగా నున్నది (యెషయా 40:22) | భూమి బల్లపరుపుగా యున్నది | భూమి గుండ్రముగా నున్నది |
| లెక్కింపలేనన్ని ఆకాశ నక్షత్రములు (యోబు 33:22) | 1100 నక్షత్రములు మాత్రమే యున్నవి | లెక్కింపలేనన్ని ఆకాశ నక్షత్రములు |
| గాలికి బరువున్నది యోబు 28:25 | గాలికి బరువు లేదు | గాలికి బరువున్నది |
| ప్రతినక్షత్రము వేర్వేరుగా యుండును. 1కొరింథీ 15:41 | నక్షత్రములన్నీ సమానమే | ప్రతినక్షత్రము వేర్వేరు |
| వెలుగు పయనించును యోబు 38:19-20 | వెలుగు స్థిరము, పయనించదు | వెలుగు ప్రయనించును |
| భూమి నిరాధారముగా వ్రేలాడదీయబడి యున్నది యోబు 26:7 | భూమిని గొప్ప జంతువు మోయుచున్నది | భూమి నిరాధారముగా వ్రేలాడదీయబడినది |
| గాలి గుండ్రములుగా తిరుగును. ప్రసంగి 1:6. | గాలి తిన్నగా వీచును | గాలి గుండ్రములుగా తిరుగును |

## ఏహూదు, ఇశ్రాయేలు రెండవ న్యాయాధిపతి
## (Ehud, Israel's Second Judge)

ఏహూదు ఎడమచేతిపనివాడు, బెన్యామీనియుడు. అతడు మోయాబు రాజైన ఎగ్లోను చేతినుండి ఇశ్రాయేలీయులను విడిపించగా ఇశ్రాయేలులో ఎనుబది సంవత్సరములు నెమ్మదియుండెను (న్యాయాధిపతులు 3:12-30).

న్యాయాధిపతులలో ప్రతివాని కథనము ఇశ్రాయేలీయులు చేసిన పాపము చుట్టుకనబడును. ఇశ్రాయేలీయులు పాపము చేయగా వారిని శ్రమపెట్టుటకు దేవుడు ఒక నిరంకుశుని చేతికి వారి నప్పగించేవారు. "ఇశ్రాయేలీయులు మరల యెహోవా దృష్టికి దోషులైరి గనుక వారు యెహోవా దృష్టికి దోషులైనందున యెహోవా ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు మోయాబు రాజైన ఎగ్లోనును బలపరచెను. అతడు అమ్మోరీయులను, అమాలేకీయులను సమకూర్చుకొనిపోయి ఇశ్రాయేలీయులను ఓడగొట్టి ఖర్జూర చెట్ల పట్టణమును స్వాధీనపరచుకొనెను. ఇశ్రాయేలీయులు పదునెనిమిది సంవత్సరములు మోయాబు రాజునకు దాసులైరి" (న్యాయా 3:12-14). ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన తీర్పు వారు మారు మనస్సు పొందునట్లు అనుగ్రహించబడెను. వారి నుండి మనం నేర్చుకొనదగిన పాఠములు :

1 దేవుడు తన ప్రజల పాపములను శిక్షించును (3:12-14).

2. ఒకడు దేవుని శక్తిని బట్టి సంపాదించుకొనిన దానిని తన స్వంత పాపముల వలన కోల్పోవును (13వ)

3. ఇశ్రాయేలీయులు ముందు ఎనిమిది సంవత్సరములు కూషన్రిషాతాయిమునకు దాసులుగా నుండిరి (3:8). ఈరెండవసారి వారు 18 సంవత్సరములు దాసులుగానుండిరి (14వ). గుణపాఠము నేర్చుకొనకపోతే చెల్లించవలసిన మూల్యము మరి ఎక్కువగును.

4. ఇశ్రాయేలీయులు దేవునికి మొర్రపెట్టగా ఏహూదను రక్షకుని దేవుడు వారికొరకు నియమించెను (15వ). ప్రార్థనలలో శక్తియున్నది. ఆయన కృపా బాహుళ్యమును బట్టి దేవుడు తన ప్రజలకు సహాయం చేయును.

5. ఆ కాలమందు ఇశ్రాయేలు గోత్రములన్నిటిలో బలహీనమైనది బెన్యామీను గోత్రము. ఏహూదు బెన్యామీను గోత్రీకుడు, ఎడమ చేతి వాటము గలవాడు. గాని బలహీనతలలో దేవుడు బలమునను గ్రహించ

సమర్థుడు (1 కొరింథీ 12:24).

6. "నీతో చెప్పవలసిన దేవుని మాట ఒకటి యున్నదని" చెప్పి ఏహూదు ఎగ్లోనును అంతమొందించెను. బైబిలు దేవుని వర్తమానమును మనకందించుచున్నది. దానిలో అపవాదిని మనం అంతమొదించ గలము.

7. ఇశ్రాయేలీయుల శత్రువులపై సంపూర్ణ విజయము పొందులాగున ఏహూదు వారిని నడిపించెను (27-29వ). దేవుని చిత్తమునకు మనం పరిపూర్ణ విధేయత చూపితే ఆయన హర్షించును.

8. ఇశ్రాయేలీయులు అతని వెంబడించాలని ఏహూదు వారిని హెచ్చరించెను (28వ). మంచి నాయకత్వానికి ఐదులు ఇంకోటి లేదు.

9. తదుపరి ఇశ్రాయేలీయులు 80 సంవత్సరముల మట్టుకు నెమ్మది పొందిరి (30వ). దేవునికి లోబడు వారు నిత్య విశ్రాంతి ననుభవిస్తారు.

ఏహూదును మిగతా న్యాయాధిపతులును దేవునికి నమ్మకమైన పరిచర్య చేయాలని మనకు బోధిస్తు యున్నారు. సువార్తకు లోబడి నమ్మకముగా యుండుము (అపో.కా 2:36-41; 1కొరింథీ 15:58). నీవు మరణ పర్యంతము నమ్మకముగా యుండాలని దేవుడు కోరుచున్నారు !

- చార్ల్స్ బాక్స్

## పేతురు యొక్క బలహీనతలు
## (Peter's Imperfections)

మనందరివలె పేతురు కూడ మానవుడే అతనికి కూడ బలహీనతలు న్నాయి. గాని యేసుక్రీస్తు దేవుని కుమారుడని అతడు బలంగా నమ్మాడు. అందువలన యేసు అతని బలహీనతలను మెరుగుపరచి బలపర్చారు. గనుక మనము కూడ పేతురువలె యుండి దేవుని వాక్యమును పాటిస్తే క్రీస్తు మనకు తప్పక సహాయము చేయును. పేతురు యొక్క బలహీనతలనుండి మనం కొన్ని పాఠాలను నేర్చుకోవచ్చును.

**పేతురు యేసును గద్దించుట**

ఒక సందర్భములో పేతురు నిజంగా యేసును గద్దించాడు. ఆ సందర్భము మత్తయి 16:21-23లో యున్నది. యేసు యెరూషలేమునకు వెళ్లి పెద్దల చేతను ప్రధాన యాజకుల చేతను శాస్త్రుల చేతను అనేక హింసలు పొంది చంపబడి, మూడవ దినమున లేచునని తెలియజేయ మొదలుపెట్టగా "పేతురు ఆయన చేయి పట్టుకొని ప్రభువా, అది నీకు దూరమగును గాక, అది నీకెన్నడును కలుగదని ఆయనను గద్దింపసాగెను". అయితే ఆయన పేతురు వైపు తిరిగి సాతానా

నా వెనుకకు పొమ్ము : నీవు నాకు అభ్యంతరకారణమై యున్నావు: నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంపక యున్నా వని పేతురుతో చెప్పెను".

అరణ్యములో యేసును శోధిస్తు, వానికి యేసు మ్రొక్కితే ఈలోకరాజ్యములన్నీ ఆయనకిస్తానని అపవాది చెప్పాడు. యేసు యొక్క కర్తవ్యము నుండి అపవాది ఆయనను, పేతురు ద్వారా మళ్లించయత్నించుచున్నాడని ఆయన గ్రహించారు. ఆసమయంలో యేసు ఇశ్రాయేలు దేశమునకు రాజవుతారని పేతురు, మిగతా శిష్యులు తలంచారు. ఏది శ్రేష్టమో యేసుకంటే పేతురుకే ఎక్కువ తెలుసన్నట్లుఅతడనుకొన్నాడు. గాని ఇంతకు ముందు అతడు చేసిన ఒప్పుకోలులోని విశ్వాసము ఈమాటలలో మనకు కన్పించదు.

దేవుడు తన గ్రంధములో బయలు పరచిన సూత్రములు, బోధలు తెలిసికొన కుండా తమయొక్క ఆలోచనలే రైటు అని ప్రజలు చాల సులువుగా అనుకొంటారు. ఈలోకస్థుల వలె మనం ఆలోచించ కూడదు గాని క్రీస్తు యొక్క మనస్సు కలిగియుండాలి. "ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది" (రోమా 8:6-7).

రూపాంతరము యొద్ద పేతురు

పేతురు యాకోబు యోహాను లను యేసు ఒక కొండమీదికి తీసికొని వెళ్లెను. ప్రార్థించుచుండగా అక్కడ ఆయన రూపాంతము పొందెను. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను, ఇదిగో మోషేయు ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాటలాడు చుండిరి (మత్త 17:1-3). ఆయనకు త్వరలో సంభవింపబోవు మరణమును గూర్చి వారు మాటలాడుచుండిరి. ఆయన శత్రువులు గూర్చి గాక ఆయన నెరవేర్చబోవు నిర్ణయమును గూర్చి వారు మాటలాడు చుండిరి (లూకా 9:31). ఆయన ప్రజలను తమ పాపముల నుండి రక్షించుటకు వచ్చెను గనుక ఆయన మరణమును గూర్చి అట్లు చెప్పబడెను. ఆయన తన్నుతాను బలిగా అర్పించు కొనెనే గాని కాలము పూర్తయ్యేవరకు ఆయన శత్రువులు ఆయనను చంపలేదు. మరొక సందర్భములో ఆయన ఇట్లు చెప్పెను : "నేను మరల దాని తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను;ఇందు వలననే నా తండ్రి నన్ను ప్రేమించుచు న్నాడు. ఎవడును నా ప్రాణమును తీసుకొనడు;నా అంతట నేనేదాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి

తీసికొనుటకును నాకు అధికారము కలదు: నాతండ్రి వలన ఈ ఆజ్ఞపొంది తిననెను" (యోహాను 10:17-18).

యేసు రూపాంతరము పొంది మోషే ఏలియాలతో మాట్లాడుట ఆ శిష్యులు చూచిరి. "అప్పుడు పేతురు - ప్రభువా మన మిక్కడ ఉండుట మంచిది; నీకిష్టమైతే ఇక్కడ నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలియాకు ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదుమని యేసుతో చెప్పెను. అతడు ఇంకను మాటలాడుచుండగా ఇదిగో ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను; ఇదిగో ఈయన నాప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి పుట్టెను" (మత్త 17:4-5). మేఘము తొలగిపోయినప్పుడు యేసు తప్పమరి ఎవరును వారికి కనబడలేదు (8వ).

ఆకొండపై ఆ ముగ్గురు శిష్యులు చూచిన దానిని బట్టి మోషే ఏలియాలు క్రీస్తువైపు మార్గమును సూచించుచున్నారని తెలిసికొనగలము. ఇప్పుడు మనుష్యులు మోషే ఏలియాలను (పాతనిబంధనను) గాక, యేసుక్రీస్తు మాటలను వినవలెను. యేసు యొక్క మాటలు క్రొత్త నిబంధన లో మనకీయబడెను. ఈ సత్యమును హెబ్రీ పత్రిక ఈలాగు చెప్పుచున్నది. "పూర్వకాల మందు నానా సమయము లలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" (హెబ్రీ 1:1,2). మోషే ఏలియాలను గూర్చి పేతురు పలికినప్పుడు అతనికి ఈ సత్యము గ్రహింపుకాలేదు. గాని ప్రభువానీకిష్టమయితే అని పలికి పేతురు యేసు చిత్తమునకు తన్నుతాను అప్పగించుకొనిన సంగతి గమనించుము.

- ఓ.పి. బైర్డ్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

## సంక్షిప్త వార్తలు

2013 ఆగస్టు 6వ తేదీ మంగళవారం కాకినాడ సత్యవాణి-క్రీస్తుసంఘ ఆవరణలో సువార్తికుల సదస్సు జరిగెను. అనేక మంది సువార్తికులు హాజరై మంచి సహవాసములో పాల్గొనిరి. సమైక్యాంధ్ర ఉద్యమము వలన రవాణా సౌకర్యములు లేకపోయినను సోదరులు వందలాదిగా హాజరై దేవుని వాక్యము నుండి మంచి పాఠములులను వినగల్గిరి. ఉదయకాల కూటములో అమెరికా నుండి వచ్చిన యువకులగు జెస్సీబేల్‌గారు, రాయన్ వాట్సన్‌గారు మంచి వాక్యపరిచర్య చేసిరి. వారిద్దరు మరికొంతమంది యువకులతో కలసి కాకినాడలో దేవుని సువార్త కార్యక్రమములలో పాల్గొనిరి. రిక్కీగూటంగారు నడుపుచున్న చిల్డ్రన్ హోమ్‌లోనేయుంటు చిన్నపిల్లలకు అనేక బైబిలు పాఠములు, పాటలు నేర్పించిరి. మధ్యాహ్నకాల కూటములో సోదరులు జాషువాగూటం గారు గొప్పదైవ సందేశమునిచ్చిరి. హాజరైన వారందరికీ మంచి భోజనపానములు ఏర్పాటు చేయబడెను.

2013 ఆగస్టు 31వ తేదీ శనివారం రాత్రి వెంకటకృష్ణరాయపురంలో సన్మానసభ, సువార్తకూటము జరిగెను. గత35సంవత్సరములుగా B.S.N.L లో పలు స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ పొందిన దొండపాటి రవీంద్రనాద్ గారిని అక్కడస్థానిక సంఘము, కుటుంబ సభ్యులు ఘనముగా సన్మానించిరి. రవీంద్రనాద్ గారి జ్యేష్టకుమారుడు రాజారత్నంగారు సభకు అధ్యక్షతవహించి సమర్థవంతముగానిర్వహించిరి. జాషువాగూటం, రిక్కీగూటం, రోనీగూటంగార్లు సతీ సమేతముగా ఆ సభకు హాజరైరి. జాషువాగూటం, రిక్కీగార్లు సందర్భానుసారముగా చక్కటి వాక్యపరిచర్యచేసిరి. హాజరైన వందలాది మందికి రవీంద్రనాద్ గారి కుటుంబసభ్యులు మంచి విందు నేర్పాటు చేసిరి. వెంకటకృష్ణరాయపురంలో క్రీస్తుసంఘము బలముగా నాటబడి అభివృద్ధిజెందులాగున ప్రార్థించమనవి.

ఆగస్టు 31వ తేదీ మధ్యాహ్నకాలమందు నిజామాబాద్ జిల్లాలో ఇండిపెండెంట్ గా పనిచేయుచున్న టి.డేవిడ్‌రాజు గారు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిరి. కాకినాడలో జాషువాగూటం గారిని దర్శించిన తరువాత క్రీస్తుసంఘ సభ్యునిగా యుండుటకును, క్రీస్తు పనిని నమ్మకముగా చేయుటకును ఆయన నిర్ణయించుకొని సువార్తకు లోబడిరి.

**2013 నవంబరు 6,7,8 తేదీలలో కాకినాడ సత్యవాణి-క్రీస్తుసంఘ ఆవరణలో బైబిలు లెక్చర్‌షిప్ జరుగును, దానికి హాజరగుటకు ఇప్పటినుండియే సిద్ధపడండి.**

# మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

#7-9-35, Sambamurth Street,

Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98

Postal Regd. No. AP-VM/KD/02/2012-2014

To

From:

**SATYA VAKKU**

P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004